

సచివాలయంలో శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యాలపై అధికారులతో సమావేశమైన దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి రమణాచారి

# అయ్యప్ప భక్తుల కోసం టోల్‌ఫ్రీ నెంబరు: రమణాచారి

**హైదరాబాద్, న్యూస్‌టుడే:** శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర దేవాదాయశాఖ టోల్‌ఫ్రీ నెంబరు 1800-425-6656ను అందుబాటులోకి తేనుంది. ఈ నెల 24వ తేదీ నుంచి ఈ సేవలు ప్రారంభంకానున్నట్లు దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి కె.వి. రమణాచారి పేర్కొన్నారు. శబరిమలకు సబంధించిన సమాచారం, సందేహాల నివృత్తికి నెంబరును సంప్రదించవచ్చని పేర్కొన్నారు. శబరి యాత్రికులకు సౌకర్యాలపై సోమవారం రెవెన్యూ, పోలీసు, ఆర్టీసీ, రవాణా అధికారులతో రమణాచారి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. 25 నుంచి శబరిమల సన్నిధానంలోనూ రాష్ట్ర సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లోనూ ప్రత్యేక సమాచార విభాగాన్ని ఏర్పాటు చేయాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు.